ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

అమరావతి, జూలై 1 :
'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి

పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం.
కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారథి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

అమరావతి,జూలై1): ఆంధ్రప్రదేశ్‌లో చట్టవ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో రాష్ట్ర

అభివృద్ధిపై చర్చ జరిగేదని, ఇప్పుడు మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం, పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న లాకప్ మరణాలపై చర్చ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి గొంతులు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విభేదించే స్వరాలను అణచివేస్తున్నారని జగన్ ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ కేసు, క్రాంతికుమార్ ఆత్మహత్య, కర్నూలు గంగమ్మ ఘటన వంటి సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సాయికృష్ణ కేసును ప్రస్తావిస్తూ, కస్టడీలో ఒక వ్యక్తిని హింసించి హత్య చేసి, ఆధారాలను మాయం చేశారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు కనీసం అస్థికలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైన తర్వాత ప్రభుత్వం వైఖరి మార్చుకుందని, తొలుత బాధితుడిని రౌడీషీటర్‌గా చిత్రీకరించి, తర్వాత కుటుంబాన్ని పిలిచి న్యాయం చేస్తామని చెప్పడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం అమలు కావడం లేదని, బాధితులకు మద్దతు తెలిపిన వారిపైనా విమర్శలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ సాయికృష్ణ కేసులో పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులుగా చూపిస్తూ అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ రిమాండ్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే పై అధికారులను ఎలా కాపాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి కృష్ణలంక పోలీసులకు అప్పగించారని, దీనికి సంబంధించిన అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఉందని జగన్ పేర్కొన్నారు. సాయికృష్ణ తల్లి, బంధువులు సీపీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినా స్పందించలేదని, రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఆరోపించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయని జగన్ అన్నారు. ఒక రిమాండ్ రిపోర్ట్‌లో నెల రోజుల ఫుటేజ్ లేదని, మరో రిపోర్ట్‌లో 18 నెలల ఫుటేజ్ అందుబాటులో లేదని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. క్లౌడ్ సర్వర్లలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎందుకు సేకరించలేదని, కాల్ రికార్డులు ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన జగన్, సాయికృష్ణ కేసుతో పాటు ఇతర ఘటనల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, చట్ట అమలుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యం

సిఎం ఆదేశాలతో ఇంటింటికి వెళ్లి పెన్షన్ల పంపిణీ

విజయవాడ,జూలై1 :
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికీ పెన్షన్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొన్నారు. ప్రజలకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు అంతా కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇచ్చే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించిందన్నారు. పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలనే ముఖ్యమంత్రి పెన్షన్ పెంచారని చెప్పారు. ఏపీలో ప్రతి సంవత్సరం రూ.32 వేల కోట్లు పెన్షన్‌గా ఇస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా.. ప్రతినెలా ఈ పెన్షన్ల కార్యక్రమం ఒకటో తేదీన తెల్లవారుజామున 6 గంటలకు మొదలుపెట్టి 8:30 నుంచి 9 గంటలకు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ హర్షధ్వానాలతో ఆమోదిస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

కేనరా బేంక్ Canara Bank
(A Government Of India Undertaking)
Head Office: Bangalore

స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-1
2వ అంతస్తు, సి.ఓ. బిల్డింగ్ నెం. 86, స్పెన్సార్ టవర్స్, ఎంజిరోడ్డు, బెంగళూరు-56001.
టెలీ ఫ్యాక్స్: 080-25310066,
ఇ-మెయిల్: cb2366canarabank.com

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు.

కెనరా బ్యాంక్, బెంగళూరు ఎఆర్ఎం-1 బ్రాంచ్ అయిన మేము, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు (RPAD) ద్వారా బ్యాంకుకు పొందుపరచిన క్రింద తెలిపిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కాని సదరు నోటీసు చిరునామాదారు అందుబాటులో లేనందున/RPAD ద్వారా పంపిన నోటీసులను ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందున తిరిగి రశీదు లేకుండా మాకు తిరిగి వచ్చినవి. కావున నోటీసు జారీ కాలేదు. తదుపరి బ్యాంకు వారు సదరు చిరునామా వద్ద అట్టి డిమాండ్ నోటీసును అతికించడమైనది. కావున సదరు నోటీసులోని విషయములను ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

(1) రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు: (1) (ఎ) మెస్సర్స్ NUV వెల్లూర్ LLP, నెం. 10/6, 4వ అంతస్తు, లావెల్లే రోడ్డు, బెంగళూరు-560001. **(బి) మెస్సర్స్ NUV వెల్లూర్ LLP, ఎన్‌హెచ్46 (ఎల్ & టి రెస్ట్ ఏరియా), మొట్టూర్ గ్రా॥, అబ్దుల్లాపురం, వెల్లూర్, తమిళనాడు, పిన్ 632010. (2) శ్రీ వెంకట శ్రీకాంత్ నువ్వల (భాగస్వామి),** శ్రీ టవర్స్ ఫ్లాట్ నెం. 401, శివాజీ రోడ్డు, అయ్యప్ప నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **(3) శ్రీ కెఆర్ రామలింగయ్య (భాగస్వామి)** తండ్రి ఆర్ వి రాజగోపాలయ్య, 8-6-6, కంసాలిపేట, హిందూపూర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515201. **(4) శ్రీమతి సౌమ్య ఎంఆర్ (తనఖాదారు & హామీదారు)** భర్త గిరిజశంకర్ బిఎల్, 145, 60 అడుగుల రోడ్డు, 5వ స్టేజ్, బిహెచ్ఎంఎల్ లేఅవుట్, రాజరాజేశ్వరినగర్, బెంగళూరు-560098.

(రుణగ్రహీత ద్వారా పొందిన రుణ సదుపాయము/లు ల వివరములు)

క్ర. సం.	రుణ పరిమితి/ రుణ స్వభావము	మంజూరు తేది	మొత్తం (రూ.)	01.06.2026 నాటికి రుణములు	వడ్డీ రేటు
1.	టర్మ్ లోన్ 0887773011866	23.09.2019	రూ. 8,90,00,000/-	రూ. 4,85,61,053.62	14.80

రావలసిన బకాయి మొత్తం: రూ. 4,85,61,053.62 (రూపాయలు నాలుగు కోట్ల ఎనభై ఐదు లక్షల అరవై ఒక్క వేల యాభై మూడు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు చార్జీలు అదనము.

ఎన్‌పిఎ తేది: 27.03.2025 డిమాండ్ నోటీసు తేది: 29.06.2026

సెక్యూరిటీ ఆస్తుల వివరాలు:

టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి సౌమ్య ఎం ఆర్ భర్త గిరిజశంకర్ బి ఎల్

స్థిరాస్తి: బిబిఎంపి ఖాతా నెం. 1037/240/4/1, బెంగళూరు, రాజరాజేశ్వరి నగర్ సబ్ డివిజన్, ఇది ఇప్పుడు బృహత్ బెంగళూర్ మహానగర్ పలికె అధికార పరిధిలోని కెంగేరి హోబ్లి, హలగెవడేరహల్లి గ్రా॥ వద్ద 30 గుంటలలో 17.22 గుంటల (18751 చ॥అ॥లు) విస్తీర్ణము గల కన్వెన్షన్ ఉత్తర్వు నెం. ALN-(S)-S(K)177/2009I10 ప్రకారం సర్వే నెం. 240/4 గల భూమిగా మార్చబడిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 60 అడుగుల రోడ్డు, పడమర: సర్వే నెం. 241 మరియు సర్వే నెం. 240/4లోని మిగిలిన భాగము, ఉత్తరం: రోడ్డు మరియు సర్వే నెం. 240/7 మరియు దక్షిణం: సర్వే నెం. 240/4లోని మిగిలిన భాగము.

కావున మీకు తెలియజేయదమేమనగా పైన తెలిపిన బకాయి మొత్తమునకు సంబంధించి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా **కెనరా బ్యాంక్** కు తిరిగి చెల్లించమని కోరుతూ, విఫలమైనచో **కెనరా బ్యాంక్** వారు రుణగ్రహీతలు, హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై సదరు చట్టములోని నిబంధనల క్రింద అవసరమైన చర్యలను చేపట్టబడును. సదరు చట్టము క్రింద **కెనరా బ్యాంక్** కు లభించు హక్కులతో కలుపుకొని (1) **కెనరా బ్యాంక్** ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల ఏదైన బదిలీ మరియు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అమ్మకము లేదా అసైన్‌మెంట్, లీజు ద్వారా బదిలీ కొరకు హక్కులతో కలుపుకొని రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులు సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనత చేపట్టుట మరియు మీ ద్వారా బదిలీ కొరకు సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి లేదా బదిలీ హక్కులను చేపట్టు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(13) నిబంధనలను అనుసరించి బ్యాంకు వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బ్యాంకు తనఖా/కుదువ పెట్టిన మరియు డిమాండ్ నోటీసులో రెఫర్ చేసిన ఏదైన సెక్యూర్డ్ ఆస్తులను (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్మల్ని నిషేధించినారు. సదరు చట్టములోని సెక్షన్ 13(2) నిబంధనలను అనుసరించి ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 29.06.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బెంగళూరు కెనరా బ్యాంక్

Canara Bank
A Government of India Undertaking

ఎఆర్ఎం-2, 2వ అంతస్తు, సర్కిల్ కార్యాలయము, స్పెన్సార్ టవర్స్, నెం. 86, ఎంజి రోడ్డు, బెంగళూరు-560001.
టెలిఫోన్ నెంలు. 080-25310181, ఇ-మెయిల్ - cb6298@canarabank.com

స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎం- బ్రాంచ్, బెంగళూరు** యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన **22.07.2026**న మ. **01.00** గం॥ల నుండి మ. **3.00** గం॥ల వరకు (అమ్మకం ముగిసే వరకు వ్యవధిని ప్రతి **5** నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో) అమ్మబడును.
ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (https://baanknet.com/) యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా పోర్టల్ ద్వారా డిపాజిట్ చేయవలెను లేదా చలాన్ జనరేట్ చేసి సదరు చలాన్‌లో తెలిపిన ఖాతా వివరములలో RTGS/NEFT ద్వారా **21.07.2026**న లేదా అలోగా ఇఎండి డిపాజిట్ చేయవలెను. (రూ. లక్షలలో)

క్ర. సం.	రుణగ్రహీత పేరు/చరాస్తి/స్థిరాస్తుల వివరణ	అమ్మకపు ప్రకటన ప్రకారం మొత్తం రుణాలు	ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ	రిజర్వు ధర & ధరావత్తు
1.	**(1) మెస్సర్స్ విఆర్ఆర్ ట్రేడర్స్** నెం. 401, పెంట్ హౌస్, 9వ మెయిన్, హెచ్ఆర్‌బిఆర్ లేఅవుట్, 1వ బ్లాక్, కళ్యాణ్ నగర్, బెంగళూరు-560043. **(2) మెస్సర్స్ విఆర్ఆర్ అక్వా ట్రేడర్స్** రిజిస్టర్డ్ కార్యాలయము: నెం. 19-16-11B, వార్డు నెం. 11, కాటరాయినగర్, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-524201. **(3) మెస్సర్స్ విఆర్ఆర్ అక్వా ట్రేడర్స్** నెం. ఎస్2, 2వ అంతస్తు, జెమ్ ప్లాజా, నెం. 66, ఇన్‌ఫంట్రీ రోడ్డు, బెంగళూరు-560001. **(4) శ్రీ బుధరాజు వెంకట రవి కుమార్** కేరాఫ్ బుధరాజు రంగనాథ రాజు, నెం. 48, ఎం 456, 1వ బ్లాక్, హెచ్ఆర్‌బిఆర్ లేఅవుట్, కళ్యాణ్ నగర్, 4వ క్రాస్, బెంగళూరు-560043. **(5) శ్రీ బుధరాజు వెంకట రవి కుమార్ రాజు** నెం. 7బిఎం-456, 1వ బ్లాక్, హెచ్ఆర్‌బిఆర్ లేఅవుట్, కళ్యాణ్ నగర్, 4వ క్రాస్, 7వ బి మెయిన్, బెంగళూరు-560043. **(6) శ్రీ బుధరాజు వెంకట రవి కుమార్ రాజు** ఫ్లాట్ నెం. 302, పున్నమి టవర్స్, టివి టవర్ రోడ్డు, ఎఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534202. **(7) మెస్సర్స్ దుపాయింట్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్** ప్రతినిధిగా దాని డైరెక్టర్ శ్రీ బుధరాజు వెంకట రవి కుమార్ రాజు, ఫ్లాట్ నెం. 302, పున్నమి టవర్స్, టివి టవర్ రోడ్డు, ఎఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534202. **(8) మెస్సర్స్ దుపాయింట్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్** (గతంలో దూపదగిరి కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్), రిజిస్టర్డ్ ఆఫీస్: నెం. ఎస్2, 2వ అంతస్తు, జెమ్ ప్లాజా, నెం. 66, ఇన్‌ఫంట్రీ రోడ్డు, బెంగళూరు-560001. **(8) శ్రీమతి రమాదేవి బుధరాజు** మెస్సర్స్ దుపాయింట్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో దూపందగిరి కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్), రిజిస్టర్డ్ ఆఫీస్: నెం. ఎస్2, 2వ అంతస్తు, జెమ్ ప్లాజా, నెం. 66, ఇన్‌ఫంట్రీ రోడ్డు, బెంగళూరు-560001.	రూ. 6,94,65,156.29 (రూపాయలు ఆరు కోట్ల తొంభై నాలుగు లక్షల అరవై ఐదు వేల నూట యాభై ఆరు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) ప్లస్ 29.06.2026 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములు అదనము.	బెంగళూరు-560001, డివిజన్ నెం. 70, ఇన్‌ఫంట్రీ రోడ్డు సివిల్ స్టేషన్ వద్ద మొత్తం సుమారు 50,150 చ॥అ॥లు, 4659 చ॥మీ॥ల పడమర వైపు పై ఉన్న 200'4' (61.06 మీటర్లు) మరియు పడమటి వైపున తూర్పు నుండి పడమర వరకు కొలత 210 (64 మీటర్లు) "జెమ్ ప్లాజా" గా పిలువబడుతూ మరియు బిబిఎంపి నెం. 66, పిఐడి నెం. 79-43-66/56 మరియు బిబిఎంపి నెం. 66/57, పిఐడి నెం. 7-43-66/57) వద్ద ఉన్న ఆస్తిలోని రెండవ అంతస్తులో ఉన్న యూనిట్లు ఎస్-8(ఎ) & ఎస్-8(ఎ) మరియు ఎస్-9(ఎ) & ఎస్-9(బి), వీటి మొత్తం బిల్టప్ ఏరియా 2832 చ॥అ॥లు, దీనితో పాటు, మొత్తం 50,150 చ॥అ॥ల భూమిలో 934.56 చ॥అ॥లకు సమానమైన అవిభాజ్యవాటా మరియు హక్కులు అలాగే గ్రౌండ్ ఫ్లోర్‌లో నెం. 56, 67 ం 58 కలిగిన మూడు ఖాళీ కార్ పార్కింగ్ స్థలాలు, ఇవన్నీ కలిసి బిబిఎంపి నెం. 66 వద్ద ఉన్న పూర్తి వాణిజ్య సముదాయం ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: నెం. 67 గల ఆస్తి, పడమర: నెం. 64 గల ఆస్తి ఇన్‌ఫ్రంటీ రోడ్డు, ఉత్తరం: హాస్పిటల్ రోడ్డు వైపు ఉన్న ఆస్తి, దక్షిణం: ఇన్‌ఫ్రంటీ రోడ్డు. **టైటిల్ హోల్డర్ పేరు: మెస్సర్స్ దుపాయింట్ అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా దాని డైరెక్టర్ శ్రీ బుధరాజు వెంకట రవి కుమార్ రాజు.**	రిజర్వు ధర రూ. 567.00 లక్షలు ధరావత్తు రూ. 56.70 లక్షలు

ఇతర నియమ నిబంధనలు: (ఎ) వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలము/బిడ్డింగ్ నిర్వహించబడును. ఇ-వేలము అమ్మకము ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటలో భాగముగా ముందు వివరములతో కూడిన నిబంధనల కొరకు వెబ్‌సైట్ వద్ద దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. **(బి)** అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును. **(సి)** రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడును మరియు కాగోరు బిడ్డర్లు వేలము ప్రక్రియ సమయమున వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచుకొనవచ్చును. **(డి) మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET)** పోర్టల్‌లోని ఇ-వ్యాలెట్‌లో డైరెక్టుగా డిపాజిట్ చేయవలెను లేదా సదరు చలాన్‌లో తెలుపబడిన ఖాతా వివరాలు RTGS/NEFT ద్వారా బయానాను డిపాజిట్ చలాన్ జనరేట్ చేయడం ద్వారా రిజర్వు ధరలో 10% బయానాను చెల్లించవలెను. (ఇ) ధరావత్తు సొమ్ము చెల్లించిన తరువాత ఔత్సాహిక బిడ్డర్లు క్రింద తెలిపిన డాక్యుమెంట్స్/వివరములతో తేది **21.07.2026**న లేదా అంతకముందు కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్-2, బెంగళూరు వారికి స్వయంగా ఒక కాపీ దాఖలు చేయవలెను. (1) ధరావత్తు సొమ్ముకు గాను డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ రూపంలో చెల్లించవలెను. ఒక వేళ RTGS/NEFT ద్వారా చెల్లించినచో యుటిఆర్‌తో తిరుగు రశీదు పొందవలెను. (2) నివాస ధృవీకరణ, గుర్తింపు ధృవీకరణ మరియు పాన్ కార్డ్ ఫోటో కాపీలను పంపవలెను. అయినప్పటికీ విజేత బిడ్డరు బిడ్డు మొత్తంలో 25% బ్యాలెన్స్ మొత్తమును చెల్లింపుల సమయమున బ్యాంకుకు ఒరిజినల్ డాక్యుమెంట్లు దాఖలు చేయవలెను. (3) బిడ్డు ఫారం. ఔత్సాహిక బిడ్డర్లు **https://baanknet.com/** పోర్టల్ వద్ద వారి పేరును నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. కాగోరు బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ పిఎస్‌బి అల్లయన్స్ (BAANKNET)** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ విక్షణ పొందవచ్చును. ఇ-మెయిల్: **support.baanknet@psballiance.com.** విజేతకానీ బిడ్డర్లకు ధరావత్తు తిరిగి చెల్లించబడును. **(ఎఫ్)** విజయం సాధించని బిడ్డర్ చెల్లించిన ఇఎండి వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇఎండి/అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాలపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. **(ఎఫ్)** పైన తెలియజేయబడిన ప్రకారము వేలము రిజర్వు ధర నుండి ప్రారంభించబడును. బిడ్డర్లు వారి ఆఫర్లను **రూ. 1,00,000/-** గుణాంకములలో మెరుగు పరుచుకొనవచ్చును. 'ఆన్‌లైన్' వేలం ముగింపును అత్యధిక బిడ్డు దాఖలు చేసిన బిడ్డరు (రిజర్వుధరకు తక్కువ కాకుండా)ను విజయవంతమైన బిడ్డరుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డరు పేర అమ్మరమే ఖరారు చేయబడును. **(జి)** విజయవంతమైన బిడ్డరుగా అతను/ఆమెను ప్రకటించిన వెంటనే అమ్మకము ధరలో (ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలుపుకొని